క్లుప్తంగా

చెరువు కట్ట ధ్వంసం

భిక్కనూరు: కాచాపూర్‌లోని నాగప్ప కొండ చెరువు కట్టను సోమవారం వేకువజామున ఒక రైతు ధ్వంసం చేశాడు. వివరాలు.. మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా రూ.18 లక్షలు వెచ్చించి నాగప్ప కొండ చెరువుకు మరమ్మతులు చేశారు. వ్యవసాయబావుల వద్దకు రైతులు వెళ్లేందుకు వీలుగా చెరువు కట్టను నిర్మించారు. గ్రామానికి చెందిన చంద్రగౌడ్ అనే రైతు జేసీబీ సాయంతో చెరువు కట్టను ధ్వంసం చేసి తన వ్యవసాయ పొలంలోకి రోడ్డును వేసుకున్నారు. దీంతో మిగతా రైతులకు వారి వ్యవసాయబావుల వద్దకు వెళ్లేందుకు రోడ్డు లేకుండా పోయింది. విషయం గురించి రైతులు అధికారులకు సమాచారం అందించారు. దీంతో తహసీల్దార్ నర్సింలు, ఇరిగేషన్ ఏఈ ఆనంద్, ఆర్ఐ విద్యాసాగర్‌లు చేరుకుని పరిశీలించారు. వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని వారు అన్నారు.

బాధ్యతల స్వీకరణ

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి ఎంపీడీవోగా నారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎల్లారెడ్డి ఎంపీడీవోగా పని చేసిన మల్లికార్జున్‌రెడ్డి లింగంపేటకు బదిలీ కాగా లింగంపేట నుంచి నారాయణ ఎల్లారెడ్డికి బదిలీపై వచ్చారు.

అధ్యాపకుడికి డాక్టరేట్



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకుడు, చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన గట్టగొని చంద్రశేఖర్‌గౌడ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. చంద్రశేఖర్‌గౌడ్ 'ప్రభుత్వ విధానాల్లో, రాజకీయ సమీకరణలో కుల సంఘాల పాత్ర' అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించగా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా సోమవారం డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్‌ను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

కరపత్రాల ఆవిష్కరణ

బాన్సువాడ టౌన్: బాన్సువాడ సరస్వతి ఆలయంలో ప్రతి ఏటా నిర్వహించే సరస్వతి మండల పూజ మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను ఆలయ ధర్మకర్త పోచారం శంభూరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20న నిర్వహించే మండల పూజ మహోత్సవానికి మంగళగిరి నరసింహమూర్తి(చేర్యాల స్వామి) హాజరవుతారని, 26న వసంత పంచమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఆలయ అర్చకులు సంతోష్‌శర్మ, తుకారం, శ్రీనివాస్‌గౌడ్, నారాయణరెడ్డి ఉన్నారు.

పుస్తకాల అందజేత

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలోని గ్రంథాలయానికి ఆదివారం మద్నూర్‌కు చెందిన సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగి అశోక్, గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేర్ కావాల్సిన పుస్తకాలను ఆయన అందించారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదలైన సందర్భంగా యువకుల కోసం తన వంతు సహాయంగా పుస్తకాలు కొనుగోలు చేసి గ్రంథాలయానికి అందించినట్లు చెప్పారు. ఆయనను మద్నూర్ సర్పంచ్ దరాస్ సురేశ్ సన్మానించారు.

కార్మికులకు ప్లేట్లు..

పిట్లం(జుక్కల్): మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకురాలు మండలి విమలమ్మ సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులకు ప్లేట్లు, సంక్రాంతి నోము ఇచ్చి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి నిత్యం ప్రజల కోసం సేవలందిస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులకు సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు.

ప్రమాద బీమా చెక్కు..

ఎల్లారెడ్డి: వెల్లుట్ల గ్రామానికి చెందిన కుర్మ మల్లయ్య ప్రమాదవశాత్తు మృతి చెందడంతో సొసైటీ తరఫున మంజూరైన రూ.లక్ష ప్రమాద బీమా చెక్కును బాధితుడి కుమారుడు రాజుకు వెల్లుట్ల సొసైటీ చైర్మన్ సాయిలు సోమవారం అందజేశారు. సొసైటీ తరఫున ఇన్సూరెన్సు ప్రీమియం చెల్లించడంతో ఆయనకు ప్రమాద బీమా వచ్చినట్లు ఆయన తెలిపారు.

లంబాడాల కార్యవర్గం



నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం లంబాడాల ఐక్యవేదిక లైవ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సాయిరాంను ఎన్నుకున్నారు. ఆయనతో పాటు 20 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

బడి పనులు వేగవంతం

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మైలారం ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న మన ఊరు– మన బడి పనులు వేగంగా జరుగుతున్నాయని మాజీ ఎంపీటీసీ మహేందర్ అన్నారు. సోమవారం పాఠశాలలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. పాఠశాలకు కేటాయించిన రూ.7 లక్షలను సక్రమంగా ఉపయోగిస్తున్నారన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు



పిట్లంలో భారీ ముగ్గు వేస్తున్న మహిళలు



కామారెడ్డి పట్టణ పరిధిలోని సద్గురుకాలనీలో..



ముస్తాపూర్‌లో ముగ్గుల పోటీలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలో మూడు రోజులుగా సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తమ ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేశారు. చిన్నారులు, పెద్దలు గాలిపటాలను ఎగురవేస్తూ ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. చిన్నపిల్లలకు నేరేడు పండ్లతో సంబరం నిర్వహించి దీవించారు. పిండి వంటలతో ఇళ్లన్నీ ఘుమఘుమలాడాయి. భోగి, సంక్రాంతి, కనుమ వరుస రోజుల్లో రావడంతో మూడు రోజులపాటు గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

సోమ వారం కనుమ కావడంతో చికెన్, మటన్ మార్కెట్లు క్రిక్కిరిసిపోయాయి. పండుగ సందర్భంగా చాలా చోట్ల ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



కామారెడ్డి పట్టణం అశోక్ నగర్‌లో..



జిల్లా కేంద్రంలో విద్యానగర్ కాలనీలో



బూర్గుల్‌లో సంక్రాంతి గంగిరెద్దులతో..



పెద్దకొడప్‌గల్‌లో ముగ్గులు వేస్తున్న చిన్నారులు



దోమకొండలో ..



బాన్సువాడలో ..



బిచ్కుందలో లక్ష్మీదేవికి పూజలు



చిన్నారిపై భోగి పండ్లను పోస్తున్న దృశ్యం



పిట్లంలో గాలిపటాల విక్రయాలు



రాజంపేటలో సంక్రాంతి వేడుకల్లో మహిళలు



కామారెడ్డి పట్టణం శ్రీరామ్‌నగర్ కాలనీలో..



నర్వలో ..



గోపాల్‌పేటలో..



గాంధారిలో భోగి పండ్లు పోస్తూ..



పిట్లం: ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న బీఎస్పీ నాయకులు



దోమకొండ: ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు



మద్నూర్‌లో..



రామారెడ్డి క్రికెట్ ప్రీమియర్ లీగ్–3 విజేత బండి రైడర్స్



ముస్తాపూర్‌లో వాలీబాల్ విజేతలకు బహుమతి అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి



ఆస్ట్రేలియాలో.. జంగంపల్లి వాసులు



గాలిపటం ఎగురవేస్తున్న డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి



లింగంపేటలో ..



మద్నూర్‌లో గాలిపటాలతో యువకులు



జిల్లా కేంద్రంలో నోముల పూజలో పాల్గొన్న మహిళలు



జంగంపల్లిలో సామూహిక నోములు



నస్రుల్లాబాద్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు



ఎల్లారెడ్డిలో ముగ్గు వేస్తున్న మహిళ

ఓటమి గెలుపునకు నాంది

నిజాంసాగర్(జుక్కల్): క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి గెలుపునకు నాందిగా నిలుస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ అన్నారు. కొమలంచలో మత్తడి పోచమ్మ ఆలయ క్రికెట్ టోర్నమెంట్ ము గింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శారిరక ధారుడ్యానికి, మానసికోల్లాసానికి క్రీడలు అవసరమన్నారు. టోర్నమెంట్‌లో విన్నర్‌గా నిలిచిన నిజాంసాగర్ తహసీల్ కార్యాలయం జట్టుకు రూ.15 వేల నగదుతో పాటు కప్‌ను అందజేశారు. బీఆర్ఎస్ యువనాయకుడు హరీశ్ సింధే స్పాన్సర్‌గా వ్యవహరించారు. అలాగే రన్నర్‌గా నిలిచిన నిజాంసాగర్ జట్టుకు రూ.8 వేల నగదుతో పాటు షీల్డులను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ స్పాన్సర్ చేసి విజేతలకు అందజేశారు.



బహుమతులను అందజేస్తున్న నాయకులు

ముగిసిన క్రికెట్ టోర్నమెంటు

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో ఆర్మీ జవాన్ జౌడి రవీందర్‌రెడ్డి జ్ఞాపకార్థం శనివారం ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఈ టోర్నీలో తాడ్వాయికి చెందిన 8 జట్లు పాల్గొన్నాయి. ద అవెంజర్ టీం విజేతగా నిలిచింది. విజేతలకు బహుమతులను అందజేశారు. సర్పంచ్ సంజీవులు, వైస్ఎంపీపీ నర్సింలు, ఎస్సై ఆంజనేయులు, సీడీసీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, నిర్వాహకులు జౌడి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మైనారిటీలకు మొండి చేయి



మాచారెడ్డి: తెలంగాణ సీఎం కేసీఆర్, మైనారిటీలకు పెద్ద పీట వేస్తున్నానని పదే పదే చెబుతున్నప్పటికీ ఆచరణలో మొండి చేయి చూపుతున్నారని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం మండల శాఖ అధ్యక్షుడు మహమ్మద్ అస్లామ్ ఆరోపించారు. సోమవారం మాచారెడ్డిలో అస్లామ్ మాట్లాడారు. మండలంలో మైనారిటీ కార్పొరేషన్ రుణాల కోసం 115 మంది దరఖాస్తు చేసుకుంటే ముగ్గురిని మాత్రమే ఎంపిక చేశారని, దారిద్ర్యరేఖకు దిగువనున్న మైనారిటీలను గుర్తించి అందరికీ చేయూతనివ్వాలని కోరారు. నేతలు రఫీక్, అశ్రక్, ఫిరోజ్ ఉన్నారు.

రోడ్ల నిర్మాణానికి రూ.4.25 కోట్లు మంజూరు

పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండలంలో బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.4.25 కోట్లు మంజూరైనట్లు ఎంపీపీ ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రధాన రహదారి నుంచి సర్దార్ తండా వరకు రూ.24 లక్షలు, బూరుగు పల్లి నుంచి పెద్ద దేవీసింగ్ తండా వరకు 2.5 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.2 కోట్లు , విఠల్‌వాడి గ్రామం నుంచి చింతల్‌వాడి తండా వరకు రూ.41 లక్షలు, సముందర్ తండా నుంచి కంగ్టి మండల పరిధి వరకు రూ.1.60 కోట్లు మంజూరయ్యాని వెల్లడించారు. అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ కింద మండలంలో 12 కొత్త గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణనికి రూ.2.40 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. అలాగే మండలంలో 165 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం కొనసాగుతోందని, దానికి గాను రూ.8.50 కోట్లు విడుదలైనట్లు వెల్లడించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు విజయ్ దేశాయ్, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, సర్పంచ్ తిర్మల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రతాప్ రెడ్డి

లింగంపేటలో 15 జీపీ భవనాలకు నిధులు

లింగంపేట(ఎల్లారెడ్డి): 15 నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరైనట్లు ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. అయ్యపల్లి, అయ్యపల్లిండా, బాయంపల్లి, జగదాంబతండా, కన్నాపూర్, కొండాపూర్, మాలపాటి, ముంబోజిపేట, ముంబోజిపేట తండా, ముస్తాపూర్, నల్లమడుగు, నల్లమడుగు పెద్దతండా, రాంపల్లి, రాంపూర్, ఎల్లారం గ్రామాలకు జీపీ భవనాలు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్కో జీపీకి రూ. 20 లక్షల చొప్పున కేటాయించి త్వరలో పనులు చేపడతామన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

కామారెడ్డి అర్బన్: పేదల కోసం ప్రభుత్వం ఈనెల 18 నుంచి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని కామారెడ్డి ఎంపీపీ పిప్పిరి అంజనేయులు కోరారు. సోమవారం కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. వైస్ ఎంపీపీ ఉర్దొండ నరేష్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీవో మలహరి కంటివెలుగు కార్యక్రమం గురించి వివరించారు.

నేడు రాజంపేటలో అవగాహన

రాజంపేట: కంటి వెలుగుపై మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బాలకిషన్ సోమవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.



మాట్లాడుతున్న ఎంపీపీ అంజనేయులు

సమాచారం..

■ నేడు మైనారిటీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

భిక్కనూరు: మైనారిటీ కార్పొరేషన్ రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 17న మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అనంత్‌రావు సోమవారం తెలిపారు. అభ్యర్థులు సర్టిఫికెట్లతో రావాలని సూచించారు.

■ 18 నుంచి దివ్య జీవన మహాసభలు

కామారెడ్డి అర్బన్: అన్నవరం శ్రీవీర వేంకట సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 18, 19, 20 తేదీల్లో 47వ దివ్య జీవన మహాసభలు నిర్వహిస్తున్నట్లు శ్రీరామకోట జపలిఖిత ప్రచారకుడు కృష్ణానందస్వామి తెలిపారు. ఆసక్తిగల వారు 9440387659 కు సంప్రదించాలన్నారు.

నీలకంఠేశ్వరాలయంలో పూజలు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పట్టణంలోని నీలకంఠేశ్వరాలయంలో శివస్వాములు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివమాలను ధరించిన శివస్వాములు సోమవారాన్ని పురస్కరించుకుని శివుడికి ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు చేశారు.

మైసమ్మ ఆలయంలో భక్తుల సందడి

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మైలారంలో గల కొచ్చరి మైసమ్మ ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. గ్రామస్తులు కనుమ పండుగ జరుపుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. నైవేద్యాలను సమర్పించారు.

దేవునిపల్లిలో రుద్రహోమం, అభిషేకాలు

కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని దేవునిపల్లి శివాలయంలో సోమవారం ఆలయ అన్నదానం మహారాజ పోషకులతో శివ పంచాయతన రుద్ర హోమం, రుద్రాభిషేకం నిర్వహించారు. శివదీక్షలు ప్రారంభం నాటి నుంచి నిత్య అన్నదానం, యజ్ఞాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శశికాంత్, శ్రీనివాసరావులు తెలిపారు. శివాలయ కమిటీ ప్రతినిధులు నారాయణరావు, సాయాగౌడ్ పాల్గొన్నారు.



దేవునిపల్లి శివాలయంలో రుద్రహోమం

ప్రతి మొక్కను సంరక్షించాలి



పిట్లం(జుక్కల్): గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలను సోమవారం ఎంపీడీవో వెంకటేశ్వర్‌లు పరిశీలించి మొక్కలకు నీళ్లు పట్టారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. నర్సరీలలోని ప్రతి మొక్కను సంరక్షించాలని సూచించారు. కార్యదర్శి యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ అఫ్రోజ్ పాల్గొన్నారు.

సీడ్ డిబ్లింగ్ పూర్తి చేయాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): హరితహారంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీలో సీడ్ డిబ్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని నాగిరెడ్డిపేట ఎంపీవో శ్రీనివాస్ సూచించారు. గోలిలింగాల గ్రామపంచాయతీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. దీంతో పాటు పల్లె ప్రగతిలో భాగంగా గ్రామంలో చేపట్టిన పనులను పర్యవేక్షించారు. ముందుగా నిర్ణయించిన లక్ష్యం మేరకు నర్సరీలలోని బ్యాగులలో విత్తనాలను నింపాలన్నారు. కార్యదర్శి మహేష్‌గౌడ్, కారోబార్ సాయిలు ఉన్నారు.